ఫ్లయిట్ దిగిన సత్య హడావుడిగా ఎయిర్‌పోర్ట్ బయటికి వచ్చి, టాక్సీ డ్రైవర్‌కు తాను వెళ్ళాల్సిన అడ్రస్ చెప్పి టెన్షన్‌గా ఎక్కాడు. వేగంగా వెళుతున్నా, టాక్సీని మరింత వేగంగా వెళ్ళమని డ్రైవర్‌ని తొందరపెడుతున్నాడు. అంత వేగంలో చల్లగాలులు సత్య ముఖానికి వీస్తున్నా చెమటలు పడుతున్నాయి. పదే పదే కర్చీఫ్‌తో తుడుచుకుంటూ చేరాల్సిన గమ్యం వైపు ఆత్రుతగా చూస్తున్నాడు. ఉదయం ముంబాయిలో ఉంటున్న తనకి హైద్రాబాద్ నుంచి ఓ సెల్‌కాల్ వచ్చింది. "మీ డాడీకి హార్ట్ ఎటాక్ వచ్చిందని, నిన్ను చూడాలని, పదే పదే కలవరిస్తున్నాడని, వెంటనే వచ్చేయండంటూ". ఇంటి పని మనిషి సుబ్బయ్య ఫోన్ చేశాడు. చిన్నప్పుడే తల్లి పోవడంతో, సత్య ఫాదర్ దయానందం, తానే ఫాదర్ అండ్ మదర్‌గా మిక్సై, కంట నీరు తెలియకుండా అతి గారాబంగా పెంచాడు. తన తండ్రికి ఇలా జరిగిందని తెలిసినప్పటి నుంచి సత్య మనసు కకావికలమై పలు పలు విధాలుగా కీడును శంకిస్తోంది. తను బయలు దేరింది మొదలు తండ్రిని కాపాడమని ఆ దేవుని ప్రతి నిమిషం ప్రార్థిస్తూనే ఉన్నాడు. టాక్సీ దిగి డబ్బులిచ్చి, డ్రైవర్ ఛేంజ్ ఇచ్చేలోపే బంగ్లావైపు పరిగెత్తినట్టుగా నడచి కాలింగ్ బెల్ ప్రెస్ చేశాడు.

గుండె వేగంగా కొట్టుకోనారంభించింది. ఉబికి వస్తున్న దుఃఖాన్ని తొక్కి పట్టాడు. పని మనిషి సుబ్బయ్య వచ్చి డోర్ తీయగానే, దిగాలు పడిన అతని ముఖం చూడగానే గుండె గుభేలు మంది.

"డాడీకి ఇప్పుడెలా ఉంది?" అన్నాడు ఆదుర్దాగా.

జవాబు ఇవ్వకుండా మౌనంగా నడుస్తున్న అతని వెనకే నడుస్తూ "నిన్నే అడిగేది. వినబడటం లేదా?" అన్నాడు రెట్టిస్తూ.

సుబ్బయ్య మారు మాట్లాడకుండా కిచెన్ రూంవైపు నడిచాడు. సత్య హాలులోకి గబగబా వచ్చి ఎదురుగా వున్న దృశ్యాన్ని చూసి నిర్ఘాంతపోయాడు. దయానందం సోఫాలో నిక్షేపంలా కూర్చొని గ్లాసులోని విస్కీని విలాసంగా సిప్ చేస్తున్నాడు. ఎదురుగా నిలబడ్డ సత్యాని చూసి "హలో మై సన్! హౌ ఆర్ యూ? కామన్ యార్! రా ఇలా వచ్చి కూర్చో! కంపెనీ ఇద్దువు" అన్నాడు మత్తుగా జోగుతూ దయానందం.

ఒక ఉదుటున వెళ్ళి తండ్రి గొంతు పిసికి చంపాలన్నంత ఆవేశం వచ్చింది సత్యాకి. కారణం పని మనిషితో అంత పెద్ద అబద్ధం ఆడించినందుకు. ఆవేశాన్ని అదుపు చేసుకుని "డాడీ ఏమిటి ఇదంతా?" అన్నాడు విసుగ్గా.

"ఇదా! స్కాచ్ బాటిల్, సోడా...చిప్స్..." అన్నాడు చెయ్యి టీపాయ్ వంక చూపిస్తూ.


"నేనంటున్నది వీటి గురించి కాదు. మీరు ఫోన్ చేయించిన దాని గురించి"

'ఓ అదా...తర్వాత చెబుతాను. ఫస్ట్ నువ్వు ప్రెషప్ అయిరా! తర్వాత అన్ని విషయాలు తీరిగ్గా మాట్లాడుకుందాం" అన్నాడు దయానందం గ్లాసులోని విస్కీని మరో గుటక వేస్తూ.

"డాడీ! నేను సీరియస్‌గా మాట్లాడుతున్నాను. ఎందుకు ఫోన్ చేయించావో చెప్పే దాకా ఇక్కడి నుంచి కదలను" అన్నాడు సత్య మొండిగా.

"కూల్డౌన్ మై బాయ్. ఆవేశంలో ఉన్నావు. మొదట ప్రెషప్ అయిరా! ఎందుకు ఫోన్ చేయించానో వివరంగా చెబుతాను. ప్లీజ్! వెళ్ళు" అన్నాడు అభ్యర్థిస్తూ.

సత్య లోపలికెళ్ళాడు. ఓ పావుగంట తరువాత దయానందం తన పక్కనున్న సెల్ అందుకొని సెవన్ నెంబర్స్ ప్రెస్ చేసి "హలో ప్రియా! ఆఁ నేనే మాట్లాడుతున్నాను. ఆ ఇప్పుడే వచ్చాడు. తను రాగానే నీకు పరిచయం చేస్తానన్నాను కదా! నువ్వు ఇక్కడికొస్తే పరిచయం అయినట్టు ఉంటుంది. సత్య నిన్ను చూసినట్టూ ఉంటుంది. నిన్ను చూసి ఒకే అంటే మ్యాచ్ ఫిక్సయిపోయినట్టే! ఫ్రైడే మాణింగ్ మ్యారేజి. సండే స్టార్ హోటల్‌లో రిసెప్షన్. అర్థమయ్యిందా! టెన్ మినిట్స్‌లో ఇక్కడుంటావు కదూ! ఒకే. ఉంటాను"" అని సెల్ ఆఫ్ చేశాడు. ఇదంతా లోపలిగదిలో డ్రెస్ ఛేంజ్ చేసుకుంటూ విన్న సత్యాకి చిర్రెత్తుకొచ్చింది.



"అంటే డాడీ! సుబ్బయ్యతో అబద్ధం ఆడించింది నా మ్యేరేజి కోసమన్నమాట. ఐనా ఈయనకెన్నిసార్లు చెప్పాలి. ఇప్పుడే పెళ్ళొద్దు డాడోయని. మొత్తుకున్నా వినిపించుకోరేం? నా పెళ్ళి కోసం ఇన్ని సంవత్సరాలు నిరీక్షించినవారు ఈవన్ ఇయర్ ఆయన కోరికను వాయిదా వేయలేరా? అప్పుడు నా యాంబిషన్ నెరవేరుతుంది. ఆయన కోరిక నెరవేరుతుంది" అనుకొని హాలులోకి సత్య విసురుగా వచ్చాడు.

"డాడీ! మీ ప్రవర్తనేం బాగాలేదు."

"ఏం ప్రవర్తన?" అన్నాడు అమాయకంగా.

"మీరు ఫోన్లో మాట్లాడింది మొత్తం విన్నాను."

"ఐతే, నీకు తెలిసిపోయిందనుకుంటా! మాణింగ్ సుబ్బయ్యతో అలా ఫోన్ చేయించినందుకు ఎక్స్‌ట్రీమ్లీ సారీ మైబాయ్. నువ్వెంత కంగారు పడతావో నాకు తెలుసు. మేటర్ ఇంపార్టెంట్ కాబట్టి అటా చేయించాల్సొచ్చింది. ఊరికే రమ్మంటే రావు కదా! ఐనా స్టోన్‌లాంటి మీ డాడీ బాడీ హాయిగా ఇంకో ముప్పై ఏళ్ళు పోతుందిలే!"

"మీరు ఇందాక ఫోన్ చేసిన ప్రియ ఎవరు డాడీ? మ్యాచ్ ఏంటి? మ్యారేజి ఏంటి? నాకేమి అర్థం కావటం లేదు" అన్నాడు సత్య సంశయంగా.

"అదేబాబు. పెళ్ళి సంబంధం" అంటూ దయానంద పూర్తి చేసే లోపు సత్య సోఫాలోంచి దిగ్గున లేచి,

"మీకెన్నిసార్లు చెప్పాలి డాడీ! నాకిప్పుడే ఆ ఉద్దేశ్యం లేదని. నేను స్వంతంగా ఓ సాఫ్ట్‌వేర్ కంపెనీకి ఓనరు కావాలనే యాంబిషన్ ఉందని, అది కంప్లీట్ కాగానే మీ కోరిక ప్రకారం పెళ్ళి చేసుకుంటానని, అప్పటి దాకా నాకు ఆ థాటే లేదని..."

దయానందం కొడుకు మాటల్ని మధ్యలో అడ్డుకొని, "కాని నువ్వు ఆ అమ్మాయిని చూసిన తరువాత, అప్పుడు నేను చెప్పేది ముఖ్యంగా వినాలి" అన్నాడు.

"వినను డాడీ! నేను చెప్పేది కాస్త మీరూ అర్థం చేసుకోండి!"

"నేను చెప్పేది కాస్త విను నాన్నా!".

"నో డాడీ! నేను ఏది చెప్పినా, ఎంత చెప్పినా అర్థం చేసుకునే పరిస్థితుల్లో మీరు లేరు!"

"నో మై సర్, నా లిమిట్స్‌తో నేను స్టడీగా ఉన్నాను" అన్నాడు దయానందం అర్ధ నిమీలిత నేత్రాలతో.

"ఏంటి డాడీ! మీతో టైంపాస్‌కి మాట్లాడ్డానికి నేనే దొరికానా? మీరాడించిన అబద్ధం వల్ల నేను అటెండ్ కావాల్సిన ఇంపార్టెంట్ కాన్ఫరెన్స్ మిస్ కావాల్సొచ్చింది" అన్నాడు సత్య కాస్త ఆవేశంగా.

"కూల్డౌన్ మై బాయ్! కూల్డౌన్. సండేనాడు కూడా వర్కేనా?"

సుబ్బయ్య తెచ్చిచ్చిన కాఫీ సత్య తాగేశాడు. కాలింగ్ బెల్ మోగింది. సుబ్బయ్య వెళ్ళి డోరు తీశాడు. బాబ్డ్ హెయిర్‌తో సినిమా తారను తలదన్నేలా ఉన్న ప్రియ రావడం చూసిన దయానందం లేచి ఎదురుగా వెళ్ళి, 'వెల్‌కం ప్రియా!" అంటూ సాదరంగా ఆహ్వానించాడు. ఇద్దరూ సత్య ఎదురుగా కూర్చున్నారు. దయానందం ప్రియవైపు తిరిగి, "ప్రియా! బైదిబై హి ఈజ్ మైసన్ సత్య." అంటూ పరిచయం చేశాడు.

"గ్లాడ్ టు మీట్ యు" అంటూ సత్యకు షేక్‌హ్యాండ్ అందించింది.


"నమస్తే!" అని సాంప్రదాయకమైన వందనం చేశాడు సత్య.


ప్రియ దయానందం వైపు చూసి కనుబొమలెగరేసి పెదవి విరిస్తూ భుజాలెగరేసి తనూ "నమస్తే" అంది.

"ప్రియా! మా అబ్బాయి చేసేది కంప్యూటర్ ఇంజనీర్ ఐనా, కొంచెం బిడియస్తుడు." అంటూ దయానందం కొడుకు వైపు తిరిగి "అన్నట్లు సత్యా! షి ఈజ్ ప్రియ. నా దగ్గర పి.ఏగా పని చేస్తోంది. సుగుణంలో సీత. రూపంలో నువ్వు చూశావు కనక నేను చెప్పనవసరంలేదు. ఇక నువ్వు నచ్చిందని ఒక్క మాట అంటే ఫ్రైడే మాణింగ్ మంచి ముహూర్తముందని పురోహితుడు చెప్పాడు" అన్నాడు యథాలాపంగా.

## రామ్‌గోపాల్‌వర్మ, మనోజ్‌లు మళ్ళీ గొడవపడ్డారోచ్!

సంచలనాల దర్శకుడు రామ్‌గోపాల్ వర్మ, మనోజ్‌బాజ్‌పాయిలు మళ్ళీ గొడవ పడ్డారట. ఆ మధ్య ఇద్దరి మధ్యా పచ్చ గడ్డేస్తే భగ్గుమనే తరహాలో ఉండి, తరువాత బాగుండి మళ్ళీ గొడవపడ్డారట వర్మ, మనోజ్‌లు. ఇప్పటి వరకూ సీరియల్స్, సినిమాల్లో నటించినా సొంతిల్లు కట్టుకోవడానికి కుదరక (వచ్చిన డబ్బంతా గర్ల్ ఫ్రెండ్స్‌కి పెట్టడానికే సరిపోతుందాయే!) అద్దింట్లో ఉంటున్న భాజ్‌పాయి ఎట్టకేలకు ఓ ఫ్లాట్ కొనుక్కున్నాడట. రోడ్ సినిమాలో నటించినందుకు తనకివ్వాల్సిన డబ్బు ఇవ్వాల్సిందిగా వర్మని అడిగాడట మనోజ్. అయితే ఎన్నిసార్లు తిరిగినా, మాటలే తప్ప, డబ్బు మాత్రం రాల్చడం లేదట వర్మ. దాంతో ఇద్దరూ చెడామడా తిట్టుకున్నట్లు భోగట్టా!





# సన్యాసి, జీవనోపాధి చర్య 'కాలింగ్' అవుతుంది




హరిద్వార్‌లో వున్న ఆ ఇంటికి యజమాని స్వామి ఆషానంద. నాలుగు భాగాలు కల ఆ ఇంటిని ఆయన నలుగురికి అద్దెకిచ్చారు. ఆ ఇంటిని పడగొట్టి అందులో కృష్ణుడి గుడి, శివాజీ గుడి, సత్సంగానికి హాలు, పూజగది ఇతరములు కట్టించాలి ఖాళీ చేయండి అని అద్దెదారులను కోరగా ముగ్గురు ఖాళీ చేశారు. ఒకరు ఖాళీ చేయనందున కోర్టులో దావా వేయగా సన్యాసి గెలిచాడు. దానిపై అద్దెదారుడు ఇంకా రెండు కోర్టులకు వెళ్ళాడు. అతనికి అక్కడ కూడా చుక్కెదురు అయింది. వ్యవహారం సుప్రీమ్‌కోర్టుకు చేరింది.

ఈ కేసు యు.పి. బిల్డింగ్స్ చట్టం క్రింద వేయబడింది.

ఇందులోని ముఖ్యాంశం సన్యాసి కోరినట్లు ఆయనకు ఆ చట్టం క్రింద హక్కు ఉన్నదా? అని. 'ప్రొఫెషన్, ట్రేడ్, కాలింగ్' అనే పదాల పరిధిలోనికి సన్యాసి వస్తాడా? అనేది కూడా ముఖ్యాంశంగా ప్రశ్నించబడింది.

మత సంబంధమైన కార్యక్రమాలు, మత ప్రచారం, తద్వారా జీవనోపాధి 'కాలింగ్' అనే పదం క్రిందకు వస్తాయి. ఇతరులు ఖాళీ చేసిన భాగాలను సన్యాసి తిరిగి అద్దెకు ఇవ్వలేదు. దుర్వినియోగము చేయలేదు. ఖాళీ చేయవలసినది చిన్న భాగం. అది ఖాళీ చేయకపోతే సన్యాసి తలపెట్టిన బిల్డింగ్ ఎట్లా కడతారు? 'ప్రొఫెషన్, ట్రేడ్, కాలింగ్' అనే పదాలు విస్తృతమైనవి. సన్యాసి తన జీవనోపాధికి గుడి ఇతరములు కట్టటం ఈ పదాల క్రిందకు వస్తాయి.

నాలుగు నెలల్లో ఖాళీ చేయాలని అద్దెదారునికి తీర్పు ద్వారా చెప్పింది




సుప్రీమ్‌కోర్టు.

(సన్యాసి జీవనోపాధికి చేసే పనులు 'కాలింగ్' అనే పదం పరిధిలోకి వస్తాయని గమనించాలి)

***(ఎ.ఐ.ఆర్. 2003, ఎస్.సి. 823)***

"మీకెన్నిసార్లు చెప్పాలి డాడీ! ఐనా మీరు నన్ను అర్థం చేసుకోవటం లేదు. నేను నైట్ ఫ్లైట్‌కి ముంబాయి వెళుతున్నాను. ఈసారి నిజం చెప్పినా అబద్ధమనుకుని రాను." అంటూ విసుక్కున్నాడు.

"వెళితే వెళ్ళు. నో ప్రాబ్లం. నిన్ను ఆపే ప్రయత్నం కూడా చేయను. కాని వెళ్ళే ముందు ప్రియ నచ్చిందో లేదో, అదైనా చెప్పి వెళ్ళు" బ్రతిమాలుతున్నట్లుగా అన్నాడు.

"డాడీ! నాకిప్పుడు పెళ్ళి ఆలోచనే లేనప్పుడు నచ్చుడాలు ఇప్పుడవసరమా?" అన్నాడు ముఖం చిట్లిస్తూ.

"నీకు నచ్చిందా లేదా? ఎస్ ఆర్ నో!" చివరి పదాన్ని వత్తి పలుకుతూ కళ్ళు మూసుకుని అన్నాడు దయానందం.

"అమ్మాయికేం చాలా బావుంది!"

"నిజంగా! మనసు పూర్తిగా అంటున్నావా?" ఆనందంగా అడిగాడు దయానందం.

"ఔను!"

"హమ్మయ్య! ఎక్కడ బాగా లేదంటావోనని హడలిపోయాను. ఈ సంతోషంలో మరో పెగ్ వేసుకుంటాను" అంటూ దయానందం విస్కీని గ్లాసులో పోసుకుంటున్నాడు.

తండ్రి ప్రవర్తన అర్థం కాక సత్య పిచ్చి చూపులు చూస్తున్నాడు. దయానందం గ్లాసులోని విస్కీని ఒక గుటక వేసి "సత్యా! నేను ఇంతసేపు ఎదురు చూసింది ఈ మాటకోసమే. అబద్ధం ఆడించి నిన్ను ఇక్కడికి వచ్చేలా చేసింది ఈ మాటకోసమే... నీ నోట నచ్చిందన్న ఆ ఒక్క మాట విన్నాక నా మనసు ఎంతో ఆనందంతో తేలియాడుతోంది. ఇక చెబుతానన్న నా మనసులో ముఖ్యమైన విషయం నిర్మొహమాటంగా నీ ముందుంచుతున్నాను. చూడు సత్యా! నువ్వేమో ముంబాయిలో, నేనేమో ఒంటరిగా ఇక్కడ. ఇంత పెద్ద బంగ్లాలో లోన్లీగా ఉండలేకపోతున్నాను.

అయినా ప్రతి చిన్న పనినీ పని మనిషితో చేయించుకోలేం కదా! మనకంటూ ఓ సొంత మనిషి ఉంటే మరోలా ఉంటుంది. మీ మమ్మీ పోయినిన్నాళ్ళలో నాకో తోడు కావాలనిపించని భావన, ప్రియతో చేసిన ఫ్రెండ్‌షిప్ వల్ల నాకో సొంత మనిషి కావాలనిపించింది. అదీ నా అను వారు కావాలనిపించింది. అందుకని ప్రియని నేను పెళ్ళి చేసుకుంటానని ఓపెన్‌గానే అడిగాను. అందుకు ప్రియ ఆనందంగా ఒప్పుకుంది.

ఈనెక్స్ట్ ఫ్రైడే మాణింగ్ ప్రియని మ్యారేజి చేసుకోబోతున్నాను. ఈ మ్యారేజికి ముందు ప్రియకు ఒక కండీషన్ పెట్టాను. మా సత్య నిన్ను చూసి నచ్చితేనే పెళ్ళి చేసుకుంటానని. నువ్వు కాబోయే పిన్నిని చూసి బావుందన్నావు. నౌ ఐయామ్ వెరీ హ్యాపీ. నీ మనసులో ఇప్పుడు ఓ ప్రశ్న రావొచ్చు. డాడీకి ఈ వయసులో పెళ్ళేంటనీ? దానికి నా సమాధానం.

వయసు నా బాడీకి కాని నా మనసుకు కాదు కదా! సీ మై డియర్ సన్! మీ డాడీ పెళ్ళి వరకూ ఉంటావా? వెళతావా?" అన్నాడు దయానందం ప్రియ భుజంపై చేయి వేస్తూ.

సత్య నోట మాట పెగలక నిశ్చేష్టుడై ఇద్దరి వంక పిచ్చి చూపులు చూడసాగాడు. ❋

